చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143

### కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు

# పరీక్షా సమగ్ర వితరణ





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 07:**
కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కుప్పం మండలంలోని పరమసముద్రం వద్ద గల కేజీబీవీలో ప్రతిభా పరీక్షా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ అధ్యక్షుడు డా.ఎం.పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.ఈ ప్రతిభ పరీక్ష 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించారు. ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు అట్టలు, జమెట్రీ బాక్సులు,స్కెచ్ పెన్స్‌ను సంస్థ అధినేత డా.ఎం.పవన్ కళ్యాణ్ అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం,అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని ఘనంగా పూజలు





**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు07:**
మిథున్ రెడ్డికి త్వరలో బెయిల్ మంజూరు కావాలని చౌడేపల్లి మండలం బుటకపల్లి ఆంజనేయస్వామి ఆలయంతో పాటు చౌడేపల్లిలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చౌడేపల్లి మండలాధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వైసీపీ మండలాధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ లేని లిక్కర్ కేసులో రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచడం అన్యాయమని అక్రమమని చంద్రబాబు నీచ బుద్ధికి నిధి నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్ని కేసులు బనాయించిన మిథున్ రెడ్డి కడిగిన ముత్యంల బయటకు వస్తాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రాజు మండల వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, వైకాపా మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి వెంకటరమణ బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ రమేష్ దుర్గ సముద్రం చెంగారెడ్డి కో ఆప్షన్ సభ్యులు సాదిక్ బాషా, మాజీ సింగల్ విండో చైర్మన్ రవిచంద్ర రెడ్డి, సర్పంచులు ఓబుల్ రెడ్డి, రఘురాం రెడ్డి, షంషీర్ మరియు షాదిక్, నాయకులు శంకర రెడ్డి,కృష్ణప్ప శంకరప్ప, సుబ్రహ్మణ్యం,రాజు దుర్గ సముద్రం అమర్నాథ్, వెంగళపల్లి శేఖర, శ్రీనివాసులు, శ్రీరాములు, వెంకటేష్, రాజు, కురపల్లి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన వీకోట పట్టణం.

**వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 07:**
వీకోట పట్టణంలో గురువారం రోజు విపరీతమైన రద్దీతో ఎటుచూసినా రహదారి గుండా మరియు దుకాణాల వద్ద జన సందోహంతో నిండిపోయి పట్టణం మొత్తం కిటకిటలాడినది. వివరాల్లోనికి వెళితే ఈ నెల 8వ తేదీ శుక్రవారం వరలక్ష్మీ పూజ సందర్భంగా మరియు మరుసటి రోజు శనివారం మూడవ శ్రావణ శనివారం, హిందువుల శనివారాల ఒక్కపొద్దులు రెండు ఏకకాలంలో కలిసి రావడంతో ప్రజలు పూజారి సామాగ్రిలో నూతన వస్త్రాలు నూతన ఆభరణాలు కొనడానికి విశేషంగా ఎగబడినారు. ఈ సందర్భంగా పట్టణంలో విపరీతమైన రద్దీపరిగి ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడినారు. వీకోట అర్బన్ పోలీస్ స్టేషన్ పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు ఎదురుగా కాకుండా పటిష్టంగా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసి ప్రజల రాకపోకలకు సహకరించినారు.

### ప్రజా విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే

# చింతల రామచంద్రారెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 07:**
అన్నమయ్యజిల్లా పీలేరు కూటమి అధికారులకు వచ్చి 14 నెలలోనే ప్రజావిశ్వాసం కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. అమలు గాని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలు మోసం చేయడం రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నైజం అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి వైఎస్ఆర్సిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతిఇంటికి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమాలు అన్యాయాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ జెడ్పిటిసి గజ్జల శృతి, శీను రెడ్డి, పెద్దిరెడ్డి, ద్వారక నాథరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఆనందరెడ్డి, రవిచంద్రారెడ్డి, డాబా బాబు,దినేష్ రెడ్డి, కేశవరెడ్డి ,శ్రీనాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ సేవలో డిఆర్డిఏ పీడీలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 07:**
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మను డిఆర్డిఏ పీడీలు శ్రీదేవి,శ్రీనివాస్ లు దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి పవిత్ర తీర్థప్రసాదాలు మెమొంటోలు అందించారు ఏపీఎంలు సుబ్రహ్మణ్యం, మధు సీసీలు సుగుణ,నాగరత్న శ్రీనివాసులు,రమేష్,ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## సింగల్ విండో చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న కృష్ణమూర్తికి

### శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 07:**
కుప్పం మండల సింగల్ విండో చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న కృష్ణమూర్తికి మరియు డైరెక్టర్లు అందరికి శుభాకాంక్షలు తెలిపిన కుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ కౌన్సిలర్లు సోమశేఖర్, నాను మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నూతన అన్న క్యాంటీన్ భవనానికి

# భూమి పూజ

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 07:**



కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గం మల్లనూరు గ్రామంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మణిరత్నం, చేతులమీదుగా నూతన అన్న క్యాంటీన్ భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించడం జరిగింది. సుమారు రూ. 66 లక్షలతో డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేసి మల్లానూర్, పొన్నంగూర్ సమీప గ్రామీణ ప్రాంత ప్రజలకు రూ.5 కు నాణ్యమైన భోజనం అందించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు విడండి విలువైన జీవితాన్ని ఆస్వాదించండి

## డి.ఎస్.పి సయ్యద్ మహమ్మద్ అజీజ్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు07:**
మత్తుపదార్థాలు వీడండి విలువైనజీవితాన్ని ఆస్వాదించండి డి.ఎస్.పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ అన్నారు. గురువారం ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట దళితవాడలో పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగిరి డిఎస్పిఎస్ సయ్యద్ మహమ్మద్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థులు చదువుకున్న యువత బాగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని తెలిపారు. గ్రామాల్లో యువత విద్యార్థులు కళాశాలవిద్యార్థులు గంజా యి,సారా,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. గ్రామాల్లో గొడ వలు అల్లర్లు రౌడీయిజం దాదాగిరి చేసే వారు పై వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అలాగే వారిపై ప్రత్యేక నిఘ ఉంటుం దని తెలిపారు. అనంతరం ఎస్సై సుమన్ మాట్లాడుతూ ప్రతి మగాడు ఇంట్లో తల్లి తండ్రి చెల్లి అక్క భార్య,అందరినీ బాగా చూసుకోవాలని వారికష్టసుఖాలలో పాలు పంచుకోవాలని అప్పుడే మన పుట్టుకకు విలువ ఉంటుందని యువతకు సలహాలు సూచనలు ఇచ్చారు,అనంతరం కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన కుమార్తె రేవతి కుమారుడు తిరుమలయ్య వీరిద్దరికీ ఒక ఇంట్లో కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం చాలా గర్వించదగ్గ విషయం వారి అక్క తమ్ముడు ను డీఎస్పీ ఎస్సై ఘనంగా సన్మానించి సత్కరించారు. అలాగే గ్రూప్ వన్ గ్రూప్ టు వంటి పరీక్షలకు చదువు తున్న వారికి కాంపిటీషన్ బుక్స్ మెటీరి యల్ను యువతకు డిఎస్పి అందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మేఘ నాథం,పోలీసులు బాల వజ్రవేలు హరి ప్రసాద్ చాముండేశ్వరి బాలాంబిక సర్పంచి డిల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కుప్పం మున్సిపల్ కమిషనర్‌శ్రీనివాసరావు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 07:**
వేకువజామునే మున్సిపల్ పారిశుధ కార్మికురాలైన తనతల్లిని విధులకు డ్రాప్ చేసి ద్విచక్ర వాహనంలో తిరిగి వెళ్తున్న క్రమంలో కుప్పం పోలీస్ స్టేషన్ ఎదుట ఆర్టీసీ బస్సు కింద పడ్డ పాలిటెక్నిక్ విద్యార్థి మోహన్. ప్రమాద సంఘటన తెలియగానే హుటాహుటిన అతనిని చికిత్స నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రథమ చికిత్స అనం తరం కుప్పం వైద్య కళాశాలకు తరలించి, కాస్త ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

### మహిళా,శిశు సంబంధిత చట్టాలపై

# అవగాహన సదస్సు

### ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ.ఎ.ఎస్.



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 07:**
చిత్తూరు నగరంలోని నాగయ్య కళాక్షేత్రంలో ప్రపంచ తల్లిపాల పోషణ వారోత్సవాలను జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ అధికారులతో పాటు ఐసీడీఎస్ అధికారులకు పీసి పీఎన్‌డిటి చట్టం, ఇతర మహిళా,శిశు సంబంధిత చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ.ఎ.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తల్లిపాలు శిశువుల ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వివరిస్తూ, మహిళలు, శిశువుల హక్కులను కాపాడేందుకు విధుల్లో ఉన్న అధికారుల నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అడిషనల్ ఎస్పీ రాజశేఖర్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జీఎస్టీ వసూలులో కఠినంగా వ్యవహరించాలి

# కలెక్టర్ సుమిత్ కుమార్





**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 07:**
జిల్లాలో జీఎస్టీ వసూలు వ్యవహారాన్ని కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఆయన నిర్వహించారు.ఈ సమావేశంలో చిత్తూరు డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# రేణిగుంటలో అక్రమ కట్టడాలు కూల్చి వేత





**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగష్టు 07:**
రేణిగుండం మండలం కుర కాలువ పద్మా నగర్‌లోని కమ్యూనల్ అవసరాల కోసం గుర్తించిన ప్రభుత్వ భూమిపై అక్రమంగా నిర్మించిన ఇళ్లపై శాఖ కఠిన చర్యలు చేపట్టింది. గురువారం తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్ఐ జయకృష్ణలు అధికార బృందంతో కలిసి సుమారు 60 మంది అక్రమ నిర్మాణాలను జెసిబిల సాయంతో కూల్చి వేశారు. భూమి కమ్యూనల్ అవసరాల కోసం ఉంచాలని, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తహశీల్దార్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా జ్యోతుల మహోత్సవం.



**పెనుకొండ/రొద్దం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 07:**
స్థానిక నియోజకవర్గం పరిది రొద్దం మండలం కలిపి పంచాయతీ శేషాపురం గ్రామంలో శ్రీఆది నారాయణస్వామి, శ్రీశ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి నూతన విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాలలో వరుసగా 3 రోజుల పూజలు శ్రీస్వాముల వారికి నిర్వహించడం జరిగింది. గురువారం ఉదయం గం.3-10 నుండి గం.4-40ని.లకు బ్రహ్మీదత్త ముహూర్త మిధున లగ్న పుష్కరాంశమునందు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి ప్రాణ ప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, కళాహోమములు, ప్రతిష్ఠాం గ పోదుములు, నక్షత్ర, లక్ష్మీనారాయణ, ఆయుష్య హోమములు, బలి, ఉదయం 8-00గంటలకు పూర్ణాహుతి అనంతరము మూలవిరాట్టుకు పంచామృత అభిషేకము, విగ్రహ అలంకరణ పూర్వ నీరాజనం. ఉదయం 9-00 గంటలకు శ్రీ స్వామి వారికి దీపోత్సవము (జ్యోతులు) మృణ్మయ కలశములచే గ్రామోత్సవము అనంతరము స్వామి వారికి మహా మంగళహా రతి,తీర్థ ప్రసాదవినియోగములు, అన్న సంతర్పణ కార్యక్రమాలు. శ్రీశ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి- శ్రీఆదినారాయణ స్వామిలకు మహిళలచే అంగరంగ వైభవంగా జ్యోతుల మహోత్సవం గావించారు.బుదవారం రాత్రి శ్రీ ఆది నారాయణస్వామి నాట్య మండలి ఆధ్వ ర్యంలో టింబెక్ట్ కలెక్టివ్ సహకారంతో నవ రత్నాలు నాటిక భక్తాధులకు మరింత భక్తి పారవశ్యాన్ని కలిగించింది.ఈ కార్యక్రమములో పంచాయతీ పరిధిలోని గ్రామాలే కాకుండా పెనుకొండ,హిందూపురం, మడ కశిర నియోజకవర్గాల నుండి భక్తాదులు అధిక సంఖ్యలో ఉన్నాయి.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 07:**
అన్నమయ్యజిల్లా పీలేరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, చేతుల మీదుగా అందుకున్న వాల్మీకిపురం మండలం గండబోయిన పల్లి గ్రామపంచాయతీ బీదావాండ్ల పల్లికి చెందిన సుభాష్ రెడ్డి, సుభాష్ రెడ్డికు గురువారం కలికిరి ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, చెక్కలను చాలా అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారి ఆసుపత్రికి ఖర్చులకోసం ముఖ్య మంత్రి సహాయ నిధి ప్రతిఒక్కరికి ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి, శ్రీసత్యమ్మతల్లి ఆలయకమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి, డీలర్ సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారా యణరెడ్డి, దొరబాబురెడ్డి, శ్రీనివా సరెడ్డి, మొత్తం.

